## చికిత్స పొందుతూ యువకుడి మృతి


నరేశ్(ఫైల్)

చిట్యాల, డిసెంబర్ 7 : మనస్తాపంతో గడ్డి మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండలంలోని అందుకుతండాలో చోటు చేసుకుంది. ఎస్సై జంగలి రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దామెరశెట్టి నరేశ్(23) ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతూ తరుచూ గ్రామంలో ప్రథమ చికిత్స తీసుకునేవాడు. ఈ క్రమంలో ఈ నెల 3న సాయంత్రం కడుపు నొప్పి తీవ్రం కావడంతో ఇంట్లో గడ్డిమందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మండల కేంద్రంలోని సివిల్ దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు అదే రోజు హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## 30న జాతీయ లోక్ అదాలత్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7 : అనివార్య కారణాల వల్ల వివిధ కేసుల్లో చిక్కుకొని సతమతమవుతున్న వారి కోసం ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి కే జయరాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఫ్రీ లిటిగేషన్స్, ఎలక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెంట్, ఇన్సూరెన్స్, చెక్ బౌన్స్ తదితర రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గమని, చిన్న చిన్న తగాదాలను పెద్దవిగా చేసుకోవద్దని సూచించారు. లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పు అంతిమమని, వాటికి అప్పీల్ కూడా ఉండదని తెలిపారు. ఇంతకు ముందే కోర్టు ఫీజు చెల్లించి ఉంటే తిరిగి పొందే అవకాశం ఉంటుందని జడ్జి జయరాంరెడ్డి వివరించారు.

# సకాలంలో వైద్య సేవలు అందించాలి

- ఇమ్యూనైజేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలి
- టీబీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా
- జిల్లా వైద్యాధికారులతో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా


హాజరైన అధికారులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7 : ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల పోషకాహార లోపం, రక్తహీనత నివారణకు ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణుల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు అందించే ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదలకు అటంకాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి, నయం చేయవచ్చన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, 30 మున్సిపల్ వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ.500 ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 5,772 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన డయాగ్నొస్టిక్ కేంద్రం, డయాలసిస్ కేంద్రాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రూ.1.56 కోట్లతో చెల్పూర్‌లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, మెడికల్ సూపరింటెండెంట్ నవీన్, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యులు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధం బాధితులకు సాయం


బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

కాటారం, డిసెంబర్ 7 : మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన సోయం మల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూర్తిగా దగ్ధం కాగా, నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మల్లయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉండగా, రెండు రోజుల నుంచి ఇల్లు లేక.. తినడానికి తిండి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ కుటుంబం పరిస్థితి తెలుసుకొన్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గురువారం బాధితులను కలిసి పరామర్శించారు. తక్షణ సాయం కింద దుస్తులు, నిత్యావసర సరుకులు, రైస్ బ్యాగు అందజేశారు. ఆ కుటుంబం గట్టెక్కేంత వరకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే, ప్రభుత్వ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోచన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, మహదేవపూర్ మండల ఇన్‌చార్జి అశోక్, శీలం అనిల్, రాకేశ్ పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామ వార్డు సభ్యుడు మృతి

### జడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ


మృతదేహం వద్ద కంటతడి పెడుతున్న జక్కు శ్రీహర్షిణి

కాటారం, డిసెంబర్ 7 : కాటారం మండలం మేడిపల్లి గ్రామ వార్డు సభ్యుడు రామకృష్ణ గురువారం అకాల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ పరామర్శించారు. రామకృష్ణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా, మృతదేహం వద్ద జడ్పీ చైర్‌పర్సన్ ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. వారి వెంట మండల పార్టీ నాయకులు ఉన్నారు.

## ట్రేడ్ యూనియన్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

**సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం**


మాట్లాడుతున్న అజ్మీరా తుకారాం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7 : ట్రేడ్ యూనియన్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం అన్నారు. గురువారం భూపాలపల్లి జీఎం కార్యాలయంలో అన్ని గనుల వెల్ఫేర్ ఆఫీసర్లు, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో డిసెంబర్ 27న జరగబోయే ట్రేడ్ యూనియన్ ఎలక్షన్‌పై అజ్మీరా తుకారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం బీ శ్యామ్‌ప్రసాద్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌లో విద్యార్థుల ప్రతిభ


ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

ములుగురూరల్, డిసెంబర్ 7 : రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌లో ములుగు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన సన్‌రైజర్స్ పాఠశాల విద్యార్థులు తక్కళ్లపల్లి యశ్వంత్‌రావు, పీ వంశీకృష్ణ, పీ దినేశ్ ఎగ్జిబిట్లను జిల్లా తరపున ప్రదర్శించి ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెట్టెం రాజు వారిని అభినందించారు. విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం, శోధించే ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సైన్స్‌ఫేర్‌లు దోహదపడుతాయని తెలిపారు.

## గ్రావిటీ కెనాల్‌లో పడిన దుప్పి


గ్రావిటీ కెనాల్‌లో పడిన దుప్పికి వైద్యం చేస్తున్న దృశ్యం

కాళేశ్వరం, డిసెంబర్ 7 : కాళేశ్వరం ప్రాజెక్టులోని గ్రావిటీ కెనాల్‌లో గురువారం ఉదయం దుప్పి పడింది. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి అన్నారం బరాజ్‌కు నీరు తీసుకెళ్లే ఈ గ్రావిటీ కెనాల్‌లో ప్రమాదవశాత్తు దుప్పి పడడంతో దానిని చూసిన ప్రయాణికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి రేంజర్ కమల తన సిబ్బందిని చేరుకుని, దుప్పిని బయటికి తీశారు. డాక్టర్ మల్లేశ్ దానికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అడవిలో వదిలి పెట్టారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**లోన్స్**



★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321475

**REAL ESTATE**

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ||గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512.
NT-313035

**WANTED**

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**CHANGE OF NAME**

★I, RASHIDA BEGUM, W/o MOHAMMED SARDAR ALI have changed my name to MAHMMAD RASHIDA BEGUM R/o. H.No. 2-322, Hanuman Nagar, Bhupalpalle, Warangal-506169, T.S.
NTW-000

**CHANGE OF NAME**

★I, NASEER AHMAD MD , S/o. JALEEL AHMAD (Old Name), R/o. H.No. 19-11-288/1, Shanbhunipet, Khila Warangal. 506005, T.S., have Changed my name as MOHAMMED NASEER AHMED, S/o. MOHAMMED JALEEL AHMED (New Name).
NTW-13672

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565